# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

శుక్రవారం | 21 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 8




## కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్

2లో





ప్రజల ఆస్తులను దోచుకోవడమే పెద్దపల్లి ఎమ్మెల్యే పని

స్వీయ అభివృద్ధే మనోహర్ రెడ్డి ఎజెండా

నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలారు

సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

# బీఆర్ఎస్ పాలనలో వనరుల దోపిడీ

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్ 20 (మనం న్యూస్): బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వనరుల దోపిడీ కొనసాగుతోందని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కూడా అదే తీరున కొనసాగుతున్నారని, ప్రజల ఆస్తులను దోచుకోవడమే అయన పనిగా పెట్టుకున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి, సొంత అభివృద్ధే ఎజెండాగా ఆయన పనిచేస్తున్నారని ధ్వజమెత్తారు. విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ హాత్ సే హాత్ జోడో పాదయాత్ర గురువారం పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్‌లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గం రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అత్యంత బలమైన నియోజ కవర్గంగా ఎప్పటినుంచో పేరుగాంచిందని, ప్రజలకు సేవచేయాలన్న లక్ష్యంతో గతంలో ఎందరో శాసనసభ్యులు పనిచేశారని తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే దాసరి మాత్రం ప్రజలను రకరకాల ప్రలోభాలు పెట్టి, మాయమాటలు చెప్పి ఎన్నికల్లో గెలిచారని మిగతా 2లో..

హరితహారం ప్లాంటేషన్‌కు

# సన్నద్ధంగా ఉండాలి

ఇరిగేషన్ భూములలో మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ

ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు పటిష్ట చర్యలు

ఓటరు జాబితాలో తొలగించిన ఓటర్ల వివరాలను మరోసారి దృవీకరించాలి

జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ

పెద్దపల్లి, ఏప్రిల్ 20 (మనం ప్రతినిధి): హరితహారం ప్లాంటేషన్ చేయుటకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్‌లతో కలిసి ప్లాంటేషన్, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పనులలో లేబర్ మొబిలైజేషన్, తెలంగాణ మిగతా 2లో..



# మత్స్యకారుల వృత్తి నైపుణ్యాల పరిశీలన

చిగురుమామిడి, ఏప్రిల్ 20 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూరులో ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం మత్స్యకారుల వృత్తి నైపుణ్యాల పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కరీంనగర్ ఫిషరీస్ డెవలప్ మెంట్ అధికారి విజయకిరణ్, ఏఐఎఫ్‌జి మంజులలు ముఖ్య అథితులుగా హాజరైన ఈ కార్యక్రమంలో కొత్త సభ్యత్వాలు తీసుకోవడంతో పాటు చేపల వల విసరడం, తెప్ప కొట్టడం, ఈత కొట్టడం, వల అల్లడం వంటి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జెట్టి తిరుపతి, ఉపాధ్యక్షులు పెసరి మల్లయ్య, కార్యదర్శి పిన్ని కాశి, సాయి, డైరెక్టర్లు బరిగల సదానందం, బాబు, గోనెల వెంకన్న, మకుటం నరసయ్య, శ్రీనివాస్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# వృద్ధుల డే కేర్ సెంటర్‌ను అద్భుతంగా తీర్చిదిద్దాలి

## కరీంనగర్ కలెక్టర్ కర్ణన్



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 20 (మనం న్యూస్)ః వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను అద్భుతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని జెడ్పి క్వార్టర్స్ లోని భవనంలో వృద్దుల కోసం ఏర్పాటు చేస్తున్న డే కేర్ సెంటర్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటితరం కోసం ఎంతో కృషిచేసి వృద్ధాప్యంలో ఉన్న వారిని ఆదరించడంతో పాటు వారికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా మెడికల్ కేర్, లైబ్రరి మొదలైన ఆధునిక సదుపాయాలను కల్పిస్తూ డే కేర్ సెంటర్ ఏర్పాటు పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సెంటర్ పనులను వేగవంతంగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్దం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఓ ప్రియాంక, స్త్రీ శిశు సంక్షేమ అధికారి సబితా, పబ్లిక్ హల్త్ ఈఈ, ఎఈ, తదితరులు పాల్గొన్నారు.

## అవకాశాలను సద్వినియోగం చేసుకొని

# పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

## దళితబంధు పథకంతో వ్యాపారవేత్తలుగా ఎదిగారు

## జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్



కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్20( మనంన్యూస్)రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని వ్యాపారవేత్తలుగా రాణించాలని జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ అన్నారు.గురువారం కరీంనగర్ రెవెన్యూ గార్డెన్స్‌లో నిర్వహించిన ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీ ప్రదర్శన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రదర్శనలో ఏర్పాటుచేసిన వివిధ రకాల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగాఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపనకు అందిస్తున్న సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు. ప్రభుత్వం పరిశ్రమ స్థాపనకై మిషనరీ కొనుగోలుకు 35శాతం సబ్సిడీ ఇస్తున్నందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పారిశ్రామికవేత్తలు గా రాణించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకంతో పదివేల మంది లబ్ధిదారులు వ్యాపారవేత్తలుగా ఎదిగారని. నిన్నటి వరకు షాపులో సేల్స్ మెన్ గా ఉన్న వారు యజమానులయ్యారని. క్లీనర్లు, డ్రైవర్లుగా ఉన్న వారు ఓనర్లు అయ్యారని, బేకరీ షాప్ లో పనిచేసిన వారు సొంతంగా బేకరీ షాప్ పెట్టుకొని ఇంకా 5 బేకరీ షాపులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారవేత్తలుగా ఎదగాలని, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలతో చిన్న చిన్న పరిశ్రమల యూనిట్లను నెలకొల్పి లబ్ధి పొందాలన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తూ పెద్ద వ్యాపారులుగా ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమ కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు, డిఆర్డిఓ శ్రీలత, మెప్మా పిడి బి రవీందర్, నాబార్డ్ ఏజిఎం, ఫుడ్ ప్రాసెసింగ్ మేనేజర్ కృష్ణ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నర్సింగరావు, సెక్రెటరీ గణపతి, తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం ప్లాంటేషన్‌కు

# సన్నద్ధంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి..

క్రీడా ప్రాంగణాలు, ఓటర్‌ల జాబితా అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జూన్ మాసం నుంచి హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించే అవకాశం ఉందని, ప్రస్తుత సంవత్సరంలో నీటిపారుదల శాఖ పరిధిలో అధిక శ్రద్ద వహించి లక్షా ్యలు నెరవేర్చాలని కలెక్టర్ సూచించారు. హరితహారంలో భాగంగా ఇరిగేషన్ భూములలో మొక్కలు నాటేందుకు వీలుగా మండలాలు, గ్రామాలలోని భూములు అన్ని క్లీయర్‌గా ఉండాలని, ఎంపీడీవో, తహాశీల్దార్, నీటిపారుదల శాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి జిల్లాలో నీటి ప్రాజెక్టులు, కాల్వల క్రింద సేకరించిన భూమి ప్రభుత్వ స్వాధీనంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచిచంరాఉ. రానున్న 15,20రోజులలో మండలాల వారిగా సంభందిత భూములను ఇరిగేషన్ అధికారులు, ఎంపీడీఓ, తహాశీల్దార్లు కలిసి సంయుక్తంగా సర్వే చేసి హరితహారం ప్లాంటేషన్ చేయుటకు భూముల ఖచ్చితమైన వివరాలను అందించాలని, ప్రభుత్వ పరిదిలోఉన్న భూమికి రోడ్ బౌండరీలలో ఒక లేయర్ నాటే విధంగా ట్రెంచ్‌లు ఏర్పాటు చేయాలని, హరితహారంలో నాటిన మొక్కలను అక్రమణదారులు తొలగించిన పక్షంలో నిర్లక్ష ్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామి పనులు నిర్వహణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని, ఉదయం, సాయంత్రం అధిక పనులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో అధిక సంఖ్యలో ప్రజలకు ఉపాధి కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాలో తొలగించిన ఓటర్ల వివరాలను మరోసారి ధృవీకరించాలని కలెక్టర్ తహాశీల్దార్‌లను ఆదేశించారు. జిల్లాలో ఉన్న ఫోటో సిమిలర్ ఎంట్రీలలో మొత్తం 593మంది ఓటర్ల పూర్తి రికార్డు తొలగిపోయాయని, 1644మంది వివరాలు అసలుపోలేదని, తహాశీల్దార్ఉ సదరు రికార్డులను మరోసారి పరిశీలించి అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ చివరి నాటికి పెండింగ్‌లో ఉన్న 7974ఫారం 6,7,8దరఖాస్తులు పరిష్కరించాలని, బూత్‌స్థాయి అధికారుల నియామకంలో అవసరమైన మార్పులు చేర్పులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈసమావేశంలో పెద్దపల్లి ఆర్డీఓ వెంకట మాధవరావు, వీరబ్రహ్మాచారి, డిఆర్‌డిఓ శ్రీధర్, డిఎఫ్ఓ శివయ్య, జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, ఈఈలు డీఈలు, తహాశీల్దార్లు, ఎంపీడీఓలు, కలెక్టరేట్ పరిపాలన అధికారి కెవై ప్రసాద్, ఎన్నికల డిటీ ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో వనరుల దోపిడీ

మొదటి పేజీ తరువాయి..

ఆరోపించారు. ఆయన ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఇసుక, మట్టి దొంగతనానికి గురవుతోందని ఆరోపించారు. ఇసుక రీచ్‌లకు టెండర్లు పిలవడం, తన బినామీ పేర్లతో టెండర్లు దక్కించుకోవడం, అనంతరం దోపిడీ చేయడమే ఆయన పనిగా పెట్టుకున్నారన్నారు. ఆయన కారణంగానే పేదలకు విద్యనందించే సంస్థలు కూడా నిర్వీర్యమవుతున్నాయన్నారు. నీళ్లు, నియామకాలు, నిధుల కోసం పోరాడి సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారన్నారు. నియోజకవర్గానికి అదనంగా లక్ష ఎకరాలకు నీళ్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం కొత్తగా ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఈ ప్రాంత చివరి భూములకు సైతం నీళ్లు అందించినట్లు తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ లో ఉన్న 30 పడకల ఆసుపత్రిని 6 పడకలకు కుదించారని, తెలంగాణ వచ్చాక మనం ముందుకు వెళుతున్నామా.. లేక వెనక్కు వెళుతున్నామా.. అర్థం కావడంలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనల వనరులు అన్నీ దోపిడీకి గురవుతున్నాయి. నీళ్లు, బొగ్గు, మట్టి.. ప్రజల ఆస్తులు అన్నీ దోపిడీ అవుతున్నాయి.

## కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్



కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్20( మనంన్యూస్): జిల్లాకు తలమాణికంగా నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్ అన్నారు. గురువారం కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్ సంబందిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చారిత్రక నేపథ్యంతో ఉన్న కరీంనగర్ జిల్లా ప్రగతిని అంతకంతకు పెంచుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పర్యాటక రంగాన్ని ఆకర్షిస్తూ, ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను పూర్తిచేసి అతిత్వరగా అందుబాటులోకి తీసుకువచ్చేలా అధికారులు పనుల్లో వేగం పెంచాలని సూచించారు. డైనమిక్ లైట్ల పనులు, అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులు చివరిదశలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్. అండ్. బి. ఎస్ ఈ, ఈఈ సాంబాశివరావు లు అర్బన్ తహసీల్దార్ సుదాకర్, కాంట్రాక్టర్తదితరులు పాల్గోన్నారు.

## బంగారు పతకాలను సాధించిన

## సింగరేణి ఉద్యోగి బిడ్డను అభినందించిన ఏపీఏ జిఎం



రామగిరి,ఏప్రిల్ 20 మనం న్యూస్ ః సింగరేణి సంస్థలోని అడ్రియాల లాంగ్ వాల్ గనిలో హెడ్ ఓవర్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న అన్నపురెడ్డి రవీందర్ కూతురు ప్రవళిక నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీలో విద్యను పూర్తి చేసుకొని ఇండియన్ ఇమ్యునాలోజికల్ లిమిటెడ్ లో గోల్డ్ మెడల్,ఆల్ రౌండల్ గా ప్రతిభ కనబరిచినందుకు గాను దిశా గోల్డ్ మెడల్ రెండు విభాగాల్లో సాధించింది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమం నందు ఆమెకు బంగారు పథకాలను,సర్టిఫికెట్లను అందజేశారు. గురువారం ఏపీఏ జిఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమం నందు జిఎం ఏపీఏ కె.వెంకటేశ్వర్లు బంగారు పతకాలు సాధించిన ప్రవళికను శాలువాతో సత్కరించి,సన్మానించి,అభినందనలు తెలియజేశారు. జిఎం మాట్లాడుతూ ప్రస్తుతము మధ్యప్రదేశ్ లోని నగ్రాజి దేశ్మఖ్ యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యుయేట్స్ చదువుతున్న ప్రవళికను అభినందిస్తూ అందులో కూడా గోల్డ్ మెడల్ సాధించాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సీతారామం,ప్రాజెక్టు అధికారి కే.నాగేశ్వరరావు,ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం,డివైపిఎం ఎం.రవీందర్‌రెడ్డి,సీనియర్ పర్సనల్ అధికారులు హరీష్,రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్న ముత్తారం ఎస్సై బేతి రాములు



ముత్తారం,ఏప్రిల్ 20 మనం న్యూస్ ః ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైజగ్ నుండి మంచిర్యాల జిల్లా మందమర్రి,రామకృష్ణాపూర్ కు అక్రమంగా గంజాయిని తరలిస్తున్న యువకున్ని ముత్తారం ఎస్ఐ బేతిరాములు తన సిబ్బందితో గురువారం ఉదయం 10 గంటలకు ముత్తారం కాసర్లగడ్డ బస్టాండ్ వద్ద అందిన సమాచారం మేరకు రామకిష్టాపూర్‌కు చెందిన యువకుడు ఉల్లి కమలచారిని పట్టుకున్నట్లు గోదావరిఖని ఏసీపీ గిర ప్రసాద్ ముత్తారం పోలీస్టే గురువారం విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం ఉల్లి కమలచారి వృత్తి డ్రైవర్ అని అతను డ్రైవర్ వృత్తిలో వైజాగ్ వెళ్లినప్పుడుడు అతినికి.కొంతమందికి పరిచయం ఏర్పాడి ఈ గంజాయి అక్రమంగా తరలించేందుకు ప్లాన్ చేశాడని దీంతో ఆయన వైజాగ్ నుంచి వరంగల్ మీదుగా ఎవరికి అనుమానం రాకుండ ముత్తారం నుంచి ప్రైవేట్ వాహనలలో గోదావరిఖని మీదుగా మందమర్రి,రామకృష్ణాపూర్‌కు వెళుతున్నాడని దీంతో ముత్తారం ఎస్ఐ రాములు నమ్మదగిన సమాచారం మేరకు మాటు వేసి బస్టాండ్ వద్ద చాల చాకచక్యంగా పట్టుకున్నాడని ఎస్ఐని ఏసిపి గిరిప్రసాద్ అభినందించారు. యువకులు చేడు మార్గంలో వెళ్లడానికి ముఖ్య కారణం వారి తల్లిదండ్రలని తల్లిదండ్రులను ఆడపల్లలపై ఉన్న శ్రద్ధ కొడుకలపై ఉండటంలేదని అన్నారు. యువకులు రోజు ఎం చేస్తున్నారని వారిపై వారి తల్లిదండ్రులు నిఘా ఉంచాలని ఏసీపీ కోరారు. పట్టుకున్న రెండు కిలోల గంజాయి విలువ దాదాపు రూ.10 వేలు ఉంటుందని ఏసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని సీఐ గడిగొప్పుల సతీష్‌తో పాటు ముత్తారం ఎస్ఐ బేతి రాములు,హెడ్ కానిస్టేబుల్ మధునయ్య, సురేందర్,మల్లేష్,కానిస్టేబుల్స్ రమేష్,విజయ్,కుమార్,హోంగార్డ్ రాజు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు



ధర్మారం,ఏప్రిల్20( మనం న్యూస్): దర్మారం మండల కేంద్రంలోని ఆర్బీఎస్ జిల్లా సభ్యులు పూస్కూరు రామారావు స్వగృహంలో రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మ భగవాన్ గుడిలో ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, పత్తిపాక సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకటరెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య, డైరెక్టర్లు రేగుల లక్ష్మి, నాడెం శ్రీనివాస్, ఎండి బాబా బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు బాస తిరుపతిరావు, పార్టీ మండల ఉపాధ్యక్షులు గాజుల రాజు, మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభం




చొప్పదండి,ఏప్రిల్20 (మనంన్యూస్)చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలోని బస్టాండ్ వద్ద గ్రామ యువత ఆద్వర్యంలో కలిసి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం జిల్లా రైతుబంధు సభ్యులు మచ్చ రమేష్ ప్రారంభించారు. ఈ సందర్బంగా మచ్చ రమేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని యువత స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టాలని అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాలని మచ్చ రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పుసాల మహేష్. గొల్ల గట్టయ్య. మొగిలి సమ్మయ్య. వడ్లురి భూమయ్య. యశోద రాజయ్య. ఎనగందుల వేణు. దామెర మధుసూదన్ రెడ్డి. అమరగొండ రాజేశం. కడారి అశోక్. తాల్లపెల్లి రవి. కాటం శంకర్. జక్కుల సారయ్య. చాతర్ల శ్రీనివాస్. తాల్లపెళ్ళి కరుణాకర్. తమ్మడి స్వామి. దూస సతీష్. బోగ లక్ష్మణ్. గౌడ ఆనంద్. ఎనగందుల వెంకటేశం. గద్దపాక అనిల్. ఇరుకుల్ల సంతోష్. దొంత శ్రీదర్. పెద్దపెల్లి లచ్చయ్య. కొమల్ల రవి. జక్కుల ఆంజయ్య. మొదుంపెల్లి అంజయ్య. చిందం రాయమల్లు. కుక్కల బాబు. ఏముండ్ల మల్లేశం. కడారి మల్లేష్. తాల్లపెళ్ళి కనుకయ్య. ఇరుకుళ్ళ నరేష్. సంపత్. కుక్కల బాబు మచ్చ వీరేశం. వరికోలు శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు

## ఉచిత కంటి వైద్య శిబిరం



గోదావరిఖని, ఏప్రిల్ 20 (మనం న్యూస్): లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం మగువ ఆధ్వర్యంలో గురువారం ఎన్టీఆర్ నగర్ లోని కాకతీయ టెక్నో స్కూల్ లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కరీంనగర్ రేకుర్తి హాస్పిటల్‌కు చెందిన డాక్టర్లు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు.అనంతరం 20 మందిని ఆపరేషన్ కొరకై రేకుర్తి హాస్పిటల్ కి తరలించారు.ఈసందర్భంగా మగువ అధ్యక్షురాలు సోమారపు లావణ్య మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా అందిస్తున్న సేవను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. ఉచిత వైద్య సదుపాయం అందచేస్తున్న కరీంనగర్ రేకుర్తి హాస్పిటల్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సోమారపు అరుణ్ కుమార్,డా.లక్ష్మి వాణి,మాతంగి రేణుక,గాలి సునీత, గాండ్ల స్వరూప, ప్రేమ లత తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్

### చలివేంద్రం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

చిగురుమామిడి,ఏప్రిల్20 (మనంన్యూస్): చిగురుమామిడి మండలం గునుకుల పల్లె గ్రామ మెయిన్ రోడ్ చౌరస్తా వద్ద లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని అధ్యక్షులు గాదే రఘునాథ్ రెడ్డితో కలిసి చలివేంద్రాన్ని ఇందుర్తి మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ప్రారంభించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ బాటసారులకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. గత పది సంవత్సరాలుగా రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ సామాజిక సేవల పనిచేస్తుందని గ్రామంతో పాటు మండలంలో నియోజవర్గం అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు చదువు కు కావలసిన సామాగ్రి తో పాటు క్విజ్ ఆటపాట తో యువకులకు వాలీబాల్ క్రికెట్ డివిజన్ స్థాయి టోర్నమెంట్ ఇలా అనేక పలు సామాజిక సేవ కార్యక్రమంలో ముందుంటుందని కొనియాడారు. అనంతరం లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గాదే రఘునాథరెడ్డి ని అభినందించారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ సిపిఐ జిల్లా



కార్యదర్శి మర్రి వెంకటస్వామి, సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, ప్రజా గాయకుడు పల్లె నర్సింహ, అందే చిన్నస్వామి, బూడిద సదాశివ కంది రాజశేఖర్ రెడ్డి, గునకుల లక్ష్మారెడ్డి ,బజారు రాజిరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు బర్త్ డే వేడుకలు

### వృద్ధుల అనాథ ఆశ్రమంలో అన్నదానం



కరీంనగర్, ఏప్రిల్ 20 (మనం న్యూస్): టిడిపి జాతీయ అధ్యక్షులు ,మాజీ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబునాయుడు 73వ జన్మ దిన వేడుకలను గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ నియోజకవర్గ అబ్జర్వర్ వంచ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వృద్ధులఅనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్, మానకొండూర్ నియోజకవర్గాల కో-ఆర్డినేటర్లు కళ్యాడపు ఆగయ్య,ఎడ్ల వెంకటయ్య, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం, పార్టీనాయకులు గంగాధర కనకయ్య, గంగాధర జ్యోతి, సాయిల్ల రాజమల్లయ్య, రొడ్డ శ్రీధర్, ఎర్రవెల్లి రవీందర్,అవుదుర్తి విజయ్ కుమార్, బోలుమల్ల సదానందం, ఎలిమిల్లి కిషన్, సందబోయిన రాజేశం,తాటికొండ శేఖర్, ఆకుల కాంతయ్య, వేముల రాజేశం, ఎర్రవెల్లి వినీత్,మిట్టపల్లిశ్రీనివాస్, ఎస్ రామేశ్వర్రెడ్డి, ప్రభాకర్, జలీలొద్దీన్, ఉల్లెందుల నర్సయ్య, మేకలరాయమల్లు,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో మేటి కొత్త జైపాలన్న

### దాహార్తిని తీర్చే దిశగా 15 సెంటర్లలో చలివేంద్రాలు



కరీంనగర్, ఏప్రిల్20 (మనం న్యూస్): గతంలో అనేక సామాజిక సేవలు చేసిన ఆయన,తాజాగా వేసవి ఎండ తాకిడిని దృష్టిలో ఉంచుకుని విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికుల, ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు కొత్త జైపాల్ రెడ్డి. నగరంలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ప్రారంభిస్తున్నారు. నగరంలోని కమాన్, రాంనగర్ చౌరస్తాల్లో గురువారం మరో రెండు చలివేంద్రాలను ప్రారంభించారు. నగరంలో 15 సెంటర్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణీకుల దాహార్తిని తీర్చే దిశగా సేవ కార్యక్రమాలు చేపడుతున్నారు.కమాన్ చౌరస్తా వద్ద జైపాల్ రెడ్డి సౌజన్యంతో మిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్నిస్థానిక కార్పోరేటర్ అనూప్ ప్రారంభించారు . ఈ సందర్బంగా మిత్ర మండలి సభ్యులు, కార్పొరేటర్ మాట్లాడుతూ హైదరాబాద్, వరంగల్ నుండి వివిధ పనుల నిమిత్తం కరీంనగర్‌కు వచ్చే ప్రయాణీలకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఎండల తీవ్రంగా ఉన్నందున ప్రజలు, ప్రయాణీకులు ఎక్కువ మొత్తంలో నీరు తాగాలని సూచించారు. కరీంనగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగరంలోని రాంనగర్ చౌరస్తాలో కొత్త జయపాల్ రెడ్డి మిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, జూడో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గట్టుబూత్కూర్ సర్పంచ్ కంకణాల విజయేందర్ రెడ్డి, వేములవాడ సింగిల్ విండో చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి, మిత్రమండలి సభ్యులు గుర్రం రాజిరెడ్డి, మోహన్ రెడ్డి, అక్కెనపల్లి నాగరాజు, వైద రామనుజం, అడిచెర్ల శ్రీనివాస్, నల్ల శ్రీనివాస్, కత్తి రవీందర్, బి.రెడ్డి కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎల్లమ్మ బోనాలకు మంత్రి గంగులకు ఆహ్వానం



కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్20 (మనం న్యూస్): ఈనెల 25న కరీంనగర్‌లో జరగనున్న ఎల్లమ్మ తల్లి బోనాలకు హాజరు కావాల్సిందిగా మంత్రి గంగుల కమలాకర్‌ని కరీంనగర్ గౌడ సంఘం నాయకులు ఆహ్వానించారు.శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి బోనాల పండుగ ఉత్సవం కోసం మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ గౌడ్ గారి అధ్వర్యంలో గౌడ కులస్తులు తో కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో కోడూరి సత్యనారాయణ గౌడ్,కోడూరి లక్ష్మణ్ గౌడ్, కోడూరి హరికృష్ణ గౌడ్,గుగ్గిళ్ళ శ్రీనివాస్ గౌడ్,వొల్లాల శ్రీనివాస్ గౌడ్,సుదగోనిఆంజనేయులు గౌడ్,బత్తిని రాజు,బత్తిని శ్రీనివాస్,బత్తిని కన్నయ్య,నాగుల కిరణ్ గౌడ్,మార్క రాజు గౌడ్ తదితరులు ఉన్నారు.

### మంథని చంద్రబాబు నాయుడి జన్మదిన వేడుకలు



మంథని,ఏప్రిల్ 20 మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నరారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా గురువారం మంథనిలో తెలుగుదేశం పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి మాదాడి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో బాగుండాలని వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఆయనకు ఎల్లవేళ్లలా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మెండే రాజయ్య, మహిళా అధ్యక్షురాలు మెండ లక్ష్మి,మహ ముత్తారం,ముత్తారం మండల పార్టీ అధ్యక్షులు అందే భాస్కర చారి,రాజ్ మహమ్మద్,యువత అధ్యక్షులు బడుగు మహేష్,నరేందర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో

# కాంగ్రెస్ కార్నర్ మీటింగ్ భారీగా సక్సెస్

కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్ 20 మనం న్యూస్ : సీఎల్పీ నేత మల్లు బట్టి విక్రమార్కు చేస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర గురువారం రోజున 35వ రోజు పూర్తి చేసుకొని కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో అడుగుపెడుతున్న ఆయనకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యకార్యకర్తలు మౌనిక రెడ్డితో పాటు కాల్వశ్రీరాంపూర్ గ్రామప్రజలు స్థానిక కమాన్ కూడలి వద్ద ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం బస్టాంబ్ ఆవరణలో అంబేద్కర్ చౌరస్తాలో పులి ఇంద్రకరణ్‌రెడ్డి కాంగ్రెస్ యువ నాయకులు సమక్షంలో కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన 30 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వీరికి మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ ఇంత ఎండలను లెక్కచేయకుండా స్వాగతం పలికిన కాల్వశ్రీరాంపూర్ గ్రామమహిళలకు గ్రామప్రజలకు పేరుపేరునా ప్రత్యేక నమాస్కారాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఇన్ని వందల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ మీ అందరితో మా ట్లాడుతూ సమస్యలు తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి మా ప్రయ త్నం అని అన్నారు. ఎన్నికలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అడగడానికి రాలేదని ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మీకు తెలపడానికి తప్ప వేరే ప్రయత్నం కోసం కాదని ఆయన





స్పష్టం చేశారు. మేము చేస్తున్న ఈ పాదయాత్ర తెలంగాణ ప్రజల సుభిక్షం కోసమని ఇందిరమ్మ రాజ్యం తేవాలనే తపన కోసమని ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించేందుకే పాదయాత్ర చేస్తున్నామన్నారురర. పీపుల్స్ మార్చ్ అనేది అఖిల భారత కాంగ్రెస్ పార్టీ విధి విధానాలని తెలంగాణ తెచ్చుకున్నది నీళ్ల నిధులు నియామకాల కోసం అని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. స్థానిక ఎమ్మెల్యే ఏనాడు నియోజకవర్గ ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని మట్టి ఇసుక మాఫియాతో డబ్బులు సంపాదించుకుంటూ తమ విద్యాసంస్థలను అభివృద్ధి పరుస్తున్నారు. తప్ప ప్రజలకు రైతులకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్నో లక్షలు పెట్టి మీ కాల్వశ్రీరాంపూర్ మండలంలో నిర్మించిన చెక్ డ్యాములు స్థానిక ఎమ్మెల్యే అసమర్థత వలన కొట్టుకుపోయాయని కొన్ని లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనం వృధా అయిందని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ గ్యాస్ సిలిండర్ ధర 500 తగ్గించడం రాష్ట్రంలో రైతుబంధులాగా కూలీ బంద్ తెచ్చి సంవత్సరానికి కూలీల అకౌంట్లో 12000 జమ చేయడం కల్లుగీత కార్మికులకు ఇన్సూరెన్స్ పథకాన్ని తెచ్చి ప్రీమియం ప్రభుత్వమే చెల్లించడం ఇటువంటి సంక్షేమ పథకాలను చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్ ఠాకూర్,మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణారావు,కాంగ్రెస్ కిసాన్,రాష్ట్ర చైర్మన్ అన్వేష్‌రెడ్డి,గంట రాములుయాదవ్,కాంగ్రెస్ పార్టీ కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షులు ఎండి మునీర్,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్,సర్పంచులు మాజీ ు ,మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు,పెద్దపల్లి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడి అశోక్‌గౌడ్,నేదురు రమేష్,బంగారు రమేష్,దానవీర శ్రీనివాస్,అల్లంల దేవేందర్,సాన్ ఐటెం కం శివరామకృష్ణ,రానా,వీణ ,కాంతి,పులి ఇంద్రక రణ్‌రెడ్డి,అధిక సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు



మంథని,ఏప్రిల్ 20 మనం న్యూస్ : రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాకమంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలను గురువారం మంథని నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మంథని,ముత్తారం ,కమాన్‌పూర్ ,మహముత్తారం ,రామగిరి మహదేవ్‌పూర్, కాటారం మండలాల్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా మండల కేంద్రాల్లో ప్రజలు,పార్టీ శ్రేణులు అభిమానులు మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా మంత్రిగా కొప్పులఅ ఈశ్వర్ మంథని నియోజకవర్గ అభివృద్ధికి ఆరాటపడే పుట్ట మధుకర్‌కు అడుగడుగునా ప్రోత్సాహం అందిస్తూ ప్రాంత అభివృద్ధి,అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ఎనవేని కృషి చేశారని మంథని నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో మంత్రి మరిన్ని పదవులు పొంది ఆయురార్యోగాలతో ఉండాలని పార్టీ శ్రేణులు కోరారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గంలోని బిఆర్ఎస్ మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# చిల్లర రాజకీయాలు మానుకోవాలి

### ప్రజాక్షేత్రంలో అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉండాలే

### బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కొండ రవీందర్



మంథని,ఏప్రిల్ 20 మనం న్యూస్ : మంథని నియోజకవర్గంలో నీచ రాజకీయాలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిలువెత్తు నిదర్శనమని బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు కొండ రవీందర్ అన్నారు.మంథని ప్రెస్ క్లబ్ సమావేశంలో వారు మాట్లాడుతూ కులాల మధ్య చిచ్చు పెట్టి పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ఇటీవల జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా ఇతర ప్రాంతాల నుంచి దళిత నాయకులను తీసుకచ్చి ఎస్సీల,బీసీల మధ్య గొడవలు సృష్టించేలా చేస్తున్నారని ఆయన అన్నారు. అభివృద్ధి పై చెప్పాలే కానీ మా నాయకుడు పుట్ట మధుకర్‌పై అనవసరపు విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. మంథని నియోజకవర్గంలో 40 ఏండ్లలో జరిగిన అభివృద్ధి,నాలుగున్నర ఏండ్లలో జరిగిన అభివృద్ధిపై ప్రజాక్షేత్రంలో బహిరంగ చర్చపెట్టాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఉన్నత చదువులు చదివి విద్యావంతుడిగా పేరున్న మంథని శాసన సభ్యులు వివేకం లేని నాయకుడిలా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా మంథనిలో ప్రశాంత వాతావరణం కల్పించేవిధంగా వ్యవహరించాలని ఆశాంతికి దారితీసేలా ప్రయత్నం చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## సిమెంట్ రోడ్డు శుభ్రం చేసే పనులు పరిశీలన

రామగిరి,ఏప్రిల్ 20 మనం న్యూస్ : రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ నుండి సింగరేణి నర్సరీ వరకు సిమెంట్ రోడ్డు శుభ్రం చేసే పనులను గురువారం సర్పంచ్ పల్లె,ప్రతీమ పీవీరావు పరిశీలించారు. ఇటీవల ఈ రోడ్డును వేయడం జరిగింది. ఈ రోడ్డుపై మట్టిని తొలగించకపోవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని,దూమ్ము దూళితో కష్టతరమవుతుందని పలువురు సర్పంచ్ ప్రతిమ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆమె స్పందించి రోడ్డుపై మట్టిని తొలగించి నీటితో శుభ్రం చేసే పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో స్థానిక టిఆర్ఎస్ నాయకులు భోగే సతీష్,సూత్రం శ్రీధర్,పాస్టర్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



ముత్తారం, ఏప్రిల్ 20 మనం న్యూస్ : ముత్తారం మండలంలోని లక్కారం, పోతారం, సర్వారం,పారుపల్లి,ధర్యాపూర్,గ్రామాలలో ప్రాథమిక సహకర సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,ప్రజాప్రతినిధులుతో కలిసి ప్రారంభించడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి గ్రేడ్ ఏ కు ధర 2060 రూపాయలు,కామన్‌కు ధర 2040 రూపాయలు గిట్టు బాటు ధర కల్పిస్తుందని,రైతులందరూ పండించిన పంటను వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి,రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు అతత్తే చంద్రమౌళి,మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాయలింగు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్,సంఘం పాలకవర్గ సభ్యులు గుజ్జ గోపాల్‌రావు,అల్లం నిర్మల పాపయ్య,గిరి వీరేందర్,నాయిని పార్వతి,కొంకటి మల్లయ్య,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్‌రెడ్డి,సర్పంచ్‌లు,అత్తే లలిత చంద్రమౌళి,ఏర్రం శారధ సదానందం, నేతెట్ల మహేందర్,పర్శ లక్ష్మి రత్నం,గాదం స్రవంతి శ్రీనివాస్, సిఈవో దాసరి ప్రసాద్,ఎంపీటీసీలు ఒద్ది తిరుమల తిరుపతి, బియ్యని శ్యామల సదానందం,రమగల్ల పోసమ్మ మధుకర్,గ్రామశాఖ అధ్యక్షులు, ఉపసర్పంచ్‌లు, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు,వార్డు సభ్యులు ,నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ



ముత్తారం,ఏప్రిల్ 20 మనం న్యూస్ : ముత్తారం మండలంలోని ధర్యాపూర్ గ్రామానికి చెందిన బాధితుడు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులు మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు గురువారం ధర్యాపూర గ్రామానికి చెందిన కల్వచెర్ల రాజకుమార్ 10500 విలువ గల చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపల్లి రాజయ్య,మందల కిషన్‌రెడ్డి,కలవేన చేరాలు,మల్లయ్య,వార్డ్ సభ్యులు కల్వచర్ల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దు చనిపోయిన కుటుంబానికి

## 10 వేల రూపాయలు ఆర్థిక సాయం



రామగిరి,ఏప్రిల్ 20 మనం న్యూస్ : గురువారం కలవచర్ల గ్రామానికి చెందిన పులి తిరుపతి లక్ష్మిల వ్యవసాయానికి సంబంధించిన ఎద్దు చనిపోవడం వల్ల వాళ్ళ కుటుంబం ఆర్థిక బాధలో ఉన్నదని తెలుసుకొని లైన్స్ క్లబ్ సభ్యులు డైరెక్టర్ కల్వచర్ల సర్పంచ గంట పద్మ,గంట వెంకటరమణా రెడ్డి, కరీంనగర్‌కు చెందిన పెంచాల సరస్వతి మురహరిరావు, అడ్వకేట్‌ల దృష్టికి తీసుకుపోగా వారు వీరి కుటుంబానికి పది వేల రూపాయల ఆర్థిక సాయం గురువారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వారికి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, ఆర్గనైజర్ టీవీ సురేష్‌బాబు,కళాధర్‌రెడ్డి,దొడ్ల శ్రీనివాస్,వార్డ్ మెంబర్ భాగ్యలక్ష్మి,బిరుదు లక్ష్మణ్,కలిపాక సరా,పులి స్వప్న పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన

## బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి దాసరి ఉష



సుల్తానాబాద్,ఏప్రిల్ 20 మనం న్యూస్ : సుల్తానాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బహుజన్ సమాజ్‌పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నియోజకవర్గ ఇంచార్జ్ దాసరి ఉష గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ సుల్తానాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద పట్టణ వాసులకు,ప్రయాణికులకు,ఆటో డ్రైవర్లకు సౌకర్యార్థం బిఎస్పీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి సహకరించిన సుల్తానాబాద్ మూడో వార్డు కౌన్సిలర్ నిషాన్ ఖాతున్ – రఫీక్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్‌పటేల్,మండల ఉపాధ్యాక్షులు కొల్లూరి నర్సయ్య,మండల కార్యదర్శి కేదాసి రమేష్,మండల కోశాధికారి ఆల్లెపు చంద్రశేఖర్,పట్టణ అధ్యక్షులు తోట మధుపటేల్,ఆషాడపు రాములు,గోలి శ్రీనివాస్,దిడ్డి తిరుమల్,దాస్,తదితరులు పాల్గొన్నారు.

## హిమ్మత్‌నగర్‌లో ప్రీస్కూల్‌మేళా



వీణవంక-ఏప్రిల్ 20 (మనం న్యూస్) : మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రంలో గురువారం ప్రీస్కూల్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హుజురాబాద్ సీడిపిఓ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రైవేట్ స్కూల్స్‌కు దీటుగా విద్యాబోధన చేస్తున్నారని,పిల్లలకు,గర్భిణీలకు రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న పోషకాలతో కూడిన భోజనం పెట్టడం జరుగుతందని, పిల్లల యొక్క ఎదుగుదల గుర్తించి తగు సూచన ఇవ్వడం జరుగుతుందని అన్నారు.మిషన్‌వాత్సల్య పథకానికి అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అనంతరం పిల్లలకు అంగన్‌వాడి పట్టాలు, అసైన్‌మెంట్ కార్డులు అందజేశారు.కొందరు చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నల్ల మమత తిరుపతిరెడ్డి, గ్రామ సర్పంచ్ రాధ, ఉపసర్పంచ్ గెల్లు రమేష్, సూపర్‌వైజర్ శ్యామల,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి హరీష్, వార్డు సభ్యులు మేక స్వప్న,దాసరి వీరన్న, లకోట రాజవీరు,అంగన్‌వాడీ టీచర్లు స్వరూప,లావణ్య,శారధ, ఆశ వర్కర్ సరిత, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉచితంగా కార్పోరేట్ వైద్యం అందిస్తున్న ఈటల



వీణవంక-ఏప్రిల్ 20(మనం న్యూస్) : మండలంలోని శ్రీరాములపేట గ్రామం నుండి సికింద్రాబాద్‌లోని ''ఆర్‌విఎం'' ఆసుపత్రికి 60మంది రోగులను వివిధ వైద్య చికిత్సల నిమిత్తం పంపించడం జరిగిందని భారతీయజనతాపార్టీ హుజురాబాద్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలు ముఖ్యంగా వ్యవసాయం, ఇతర కూలీ పనులు చేస్తూ జీవనంగడుపుతున్న వారు ఏదైనా అనారోగ్యం సంభవిస్తే పట్టణాల్లోని కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకునే స్థోమతలేని అభాగ్యులకు హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు ఈటల రాజేందర్ మానవతాదృక్పదంతో సికింద్రాబాద్‌లోని కార్పోరేట్ ఆసుపత్రిలో ఉచితంగా రోగులకు అన్నీ రకాల వైద్య పరీక్షలు ,శస్త్రచికిత్సలు చేయించి అలాగే భోజనవసతి కల్పించి ,మందులు కూడా పంపిణీ చేసి వారిని సంపూర్ణ ఆరోగ్యవంతులైన అయిన తరువాత వారిని ఇంటి వద్దకు చేర్చడం జరుగుతుందని అన్నారు. పైసా ఖర్చు లేకుండా మెరుగైన వైద్యం అందిస్తున్న ఈటలకు రోగులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంనుండి ఇప్పటికే దాదాపు 300మందికి పైగా రోగులు ఈటల ద్వారా వైద్య సహాయం పొందడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొల్లూరి సంధ్యబాపురావు, ఉపసర్పంచ్ బొబ్బల దామోదర్‌రెడ్డి , బిజేపి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మారం తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన కార్యదర్శిగా కల్లేపల్లి తిరుపతి



రామడుగు, ఏప్రిల్ 20 (మనంన్యూస్) బిఎస్ పి చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గా మండలంలోని కల్లెపల్లి తిరుపతి ని నియమిస్తున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు నల్లాల రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియామకానికి సహకరించిన రాష్ట్ర మరియు జిల్లా నాయకులకు జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ , అసెంబ్లీ ఇంఛార్జులు కొంకటి శేఖర్ మరియు మంద రవీందర్ లకు అవకాశం కల్పించిన అసెంబ్లీ అధ్యక్షులు నల్లాల రాజేందర్ దన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



సిరిసిల్ల టౌన్, ఏప్రిల్20 (మనం న్యూస్): టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు 73 వ జన్మదిన వేడుకలను సిరిసిల్ల నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సిరిసిల్ల నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఆవునూరి దయాకర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్థానిక సాయి బాబా దేవాలయంలో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో నారా చంద్రబా బు పాత్ర చాలా కీలకమన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తు తెలంగాణలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలోత్ సూర్యనాయక్,ఎల్లారెడ్డిపేట మండల కో ఆర్డినేటర్ చేట్కూరి నారాయణ గౌడ్,కొనరావుపేట జడ్పీటీసీ అభ్యర్థి మోతె బాలవ్వ,తెలుగు మహిళ నాయకురాలు మోతె స్నేహారెడ్డి,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మోతె రాజిరెడ్డి,ఆడేప్ సత్తయ్య,రంగు శేషాచలం గౌడ్,బాలరాజు, నారాయణరెడ్డి, ఆరే మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక సిబ్బంది పనితీరు ప్రశంసనీయం

### అగ్నిప్రమాదాల నివారణ చర్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, ఏప్రిల్ 20(మనం ప్రతినిధి): పెద్దపల్లి అగ్నిమాపక సిబ్బంది పనితీరు ప్రశంస నీయమని, ప్రజలలో అవగాహన కల్పించేందుకు చేపట్టిన కార్యక్రమాలు బాగున్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కొనియాడారు. అగ్నిమాపక వారోత్సవాలు ముగింపు సందర్భంగా పెద్దపల్లి అగ్నిమాపక కేంద్రంలో ప్రజల సందర్శనార్థం నిర్వహించిన అగ్నిమాపక పరికరాలు, వాహనముల స్టాల్స్‌ను సందర్శించి ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో స్థానిక





ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అగ్నిమాపక సిబ్బంది రాత్రింబవళ్లు తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను, ఆస్తులను కాపాడుతున్నారని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించి విజయవంతంగా వారోత్సవాలు నిర్వహించారని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. పెద్దపల్లి అగ్నిమాపక అధికారి దేవనంది శ్రీనివాస్ మాట్లాడుతూ అఖిల భారత అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14నుంచి 20వరకు వారం రోజుల పాటు పెద్దపల్లి పట్టణంలో నిర్వహించామని తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో స్టాల్స్ ఏర్పాటు చేశామని, రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్, హోటల్స్, అపార్ట్మెంట్లు, పెట్రోల్‌బంకులు, జెండా చౌరస్తా, మసీదు రోడ్డులోని



వాణిజ్య కేంద్రాలలో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒకవేళ అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు నియంత్రించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తూ చైతన్య పరచడం జరిగిందని తెలిపారు. అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బంది అవగాహన కల్పిస్తూ పోస్టర్లు కరపత్రాలను పంపిణీ చేశామని, వేసవి దృష్ట్యా అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మూడవ వార్డు కౌన్సిలర్ భిక్షపతి, శ్రీకృష్ణ హాస్పిటల్ మేనేజీమెంట్ చాడ వెంకటరెడ్డి, అదనపు ప్రధాన అగ్ని మాపకుడు ఎండి సిరాజుద్దీన్, వాహన చోదకుడు జి.శ్రీనివాస్, పి.చంద్రయ్య, అగ్నిమాపకులు కే.శ్రీనివాస్, బి.శ్రావణ్‌కుమార్, పి.మనోహర్‌రెడ్డి, ఎం ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్



రామడుగు, ఏప్రిల్ 20 (మనం న్యూస్): మండలంలోని దత్తోజిపేట గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ బండ అజయ్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధత్వరహిత రాష్ట్రంగా తెలంగాణను రూపొందించాలన్న లక్ష్యంతో సిఎం కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగయ్య, వైద్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ తాపీ కార్మిక సంఘం వార్షికోత్సవ వేడుకలు

జమ్మికుంట, ఏప్రిల్ 20( మనం న్యూస్):నేతాజీ తాపీ కార్మిక సంఘం 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగానేతాజీ తాపీ కార్మిక సంఘం అధ్యక్షుడు బిట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలోవార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ తాపీ కార్మికులను నేతాజీ తాపీ కార్మిక సంఘం నూతన కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య హాజరయ్యారు.ఈ



సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పొనగంటి మల్లయ్య మాట్లాడుతూ నూతన కార్యవర్గ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. గృహ నిర్మాణాలకు కాపీ కార్మికుల కృషి చాలా గొప్పదని అన్నారు. కార్మిక సంఘం ఏర్పాటు చేసుకుని 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవం ఘనంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు. 40 సంవత్సరాలుగా తాపీ కార్మికులుగా పనిచేస్తున్న సీనియర్ తాపీ కార్మికులను సన్మానించడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ తాపీ కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ కార్యదర్శి శనిగరపు తిరుపతి, వెంకట్ రెడ్డి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన గురుకుల పాఠశాలలో

## వేసవి శిక్షణ శిబిరం

సిరిసిల్ల, ఏప్రిల్20(మనం న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలో గల గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో పలు అంశాలపై వేసేవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేశామని గురువారం గురుకుల ప్రధానోపాధ్యాయురాలు శకుంతల తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో మ్యూజికల్ క్యాంప్ లైఫ్ స్కిల్స్ యంగ్ జర్నలిస్ట్ మరియు పబ్లిక్ స్పీకింగ్ యాంకరింగ్ వీటిపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు .ఈ సందర్భంగా వారునేర్పే నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని డి ఎస్ వెంకన్న తెలిపారు.




## గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

### విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### గాయత్రి విద్యాసంస్థల ఆధినేత అల్లెంకి శ్రీనివాస్

పెద్దపల్లి, ఏప్రిల్ 20 (మనం ప్రతినిధి): అందివచ్చిన అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గాయత్రి విద్యాసంస్థల ఆధినేత అల్లెంకి శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గురువారం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. గాయత్రి కళాశాలలో చదువుతున్న తృతీయ సంవత్సరం విద్యార్థులు మరియు పూర్వ విద్యార్థులు జాబ్ మేళాకు హాజరయ్యారు. 6-ప్రముఖ కంపెనీలు విప్రో, హెచ్‌ఆర్‌హెచ్‌నెక్స్ట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీఎస్‌వి ఇంజనీరింగ్, అపోలో ఫార్మసీ కంపెనీలు పాల్గొన్నాయి. విద్యార్థులకు 3రౌండ్స్ టైపింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ, టెలిఫోన్ ఇంటర్వ్యూ నిర్వహించడం జరిగింది. ఈజాబ్‌మేళాలో 220మంది విద్యార్థులు పాల్గొనగా ఇందులో 117మంది విద్యార్థులు (విప్రో-08,టీఎస్‌వి ఇంజనీరింగ్-20, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ -24, హెచ్‌ఆర్‌హెచ్ నెక్స్ట్-50, అపోలో ఫార్మీసీలో-15, వివిధ కంపెనీలలో విద్యార్థులు సెలెక్టు అయ్యారు. ఉద్యోగ అవకాశాలు సాధించిన విద్యార్థులను కళాశాల ఆధినేత అల్లెంకి శ్రీనివాస్ అభినందిస్తూ మాకళాశాలలో చదివే విద్యార్థులకు చదువుతో పాటు ఉద్యోగ అవకాశాలు సాధించడానికి అన్ని రకాలైన నైపుణ్యాలు ఇస్తున్నామని, ప్రతి సంవత్సరం క్యాంపస్ డ్రైవ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈఅవకాశం విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలని మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని సూచించారు. ఈక్యాంపస్ డ్రైవ్‌లో వివిధ కంపెనీల హెచ్‌ఆర్ పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జే. రవీందర్, కంప్యూటర్ డిపార్ట్మెంట్ లెక్చరర్స్ కె. కుమార్, ఎంఏ సమద్, ఏ.రాజ్ కుమార్, అనూష, ఖాదర్ మరియు లెక్చరర్స్ పాల్గొన్నారు.



# చిట్ ఫండ్ నిర్వాహకులు సకాలంలో డబ్బులు చెల్లించాలి

## నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు

## కరీంనగర్ సిపి సుబ్బారాయుడు



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 20 (మనం న్యూస్)ః చిట్ ఫండ్ నిర్వాహకులు ప్రజలకు సకాలంలో డబ్బులు చెల్లించాలని, లేని పక్షంలో చట్టరీత్యా చర్యలు తప్పవని కరీంనగర్ పోలీసు కమిషనర్ ఎల్.సుబ్బారాయుడు హెచ్చరించారు. గురువారం ప్రైవేట్ చిట్ ఫండ్‌ల ప్రతినిధులతో గురువారం సిపి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడువు ముగిసిన, అవసరమైన సమయాల్లో చిట్ గ్రూప్ లోని సభ్యులకు పలువురు నిర్వాహకులు సకాలంలో డబ్బు చెల్లించడం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రజలు తమ భవిష్యత్ అవసరాల కోసం చిట్ ఫండ్ సంస్థలను నమ్మి, డబ్బులు కూడపెట్టుకుంటారని అవసరానికి వారికి అందించకుండా పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అనేక ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. కొన్ని సంస్థలు ఏకంగా డబ్బుకు బదులు తక్కువ ధర గల భూములను ఎక్కువగా చూపిస్తూ బలవంతపు రిజిస్ట్రేషన్ చేయించి గ్రూప్ సభ్యులకు కట్టబెడుతున్నట్లు ఫిర్యాదు వచ్చాయని సిపి తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేంత వరకు కరీంనగర్ పోలీసులు బాధితుల వెంట ఉంటామని తెలిపారు. అన్ని ప్రైవేట్ చిట్ ఫండ్ యాజమాన్యాలకు వారం రోజులు గడువు ఇస్తునట్లు, ఈలోగా వారి సంస్థల యొక్క పూర్తి వివరాలను కోరిన విధంగా అందజేయాలని తెలిపారు. ఆ వివరాల ఆధారంగా పూర్తిస్థాయిలో విచారణ చేపడతామన్నారు. విచారణ అనంతరం సమావేశం నిర్వహిస్తామని దానికి అన్ని యాజమాన్యాలు తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. ప్రైవేట్ చిట్ ఫండ్ సంస్థలకు తాము వ్యతిరేకం కాదని చట్ట పరిధిలో పరిమితులకు లోబడి వ్యాపారం చేసుకోవాలని సుబ్బారాయుడు సూచించారు. పరిమితులను ఉల్లంఘించడం, గ్రూపు సభ్యులకు సకాలంలో డబ్బు చెల్లించక ఇబ్బందులకు గురిచేసే సంస్థల యాజమాన్యాలకు కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిజిస్ట్రార్ ప్రసన్న, చిట్ రిజిస్ట్రార్ దిలీప్ చంద్ర గోపాల్, ఎస్బిఐ వెంకటేశ్వర్లు, పలు చిట్ ఫండ్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



కరీంనగర్, ఏప్రిల్ 20 (మనం న్యూస్)ః ముస్లీం పవిత్ర మాసమైన రంజాన్ సందర్భంగా కరీంనగర్ బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో గురువారం ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహమ్మద్ మజీబ్ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైందని, ముస్లిం సోదరులు, సోదరీమణులు ఎంతో పవిత్రంగా ఉపవాసాలు నిర్వహించే మాసమని తెలిపారు. రంజాన్ మాసంలోనే ఖురాన్ ఆవిర్భవించిందని తెలిపారు. ఈ రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు పేద ప్రజలకు ఫిత్ర అందజేస్తారని అల్లా చెప్పిన మార్గంలో నడుస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో మీర్ యాకుబ్ అలీ, హీదాయత్ అలీ మీర్జా, థాసిఫ్ అబ్బాస్, ఎండి.సామీ పర్వేజ్, ఆరిఫ్, సమీ, హఫీజ్, సైజాద్, తాజ్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు వ్యక్తిత్వ వికాస నైపుణ్యంపై ఉచిత శిక్షణ



కరీంనగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 20 (మనం న్యూస్)ః వెంకట్ ఫౌండేషన్ సహాయ సహకారాలతో ఈ నెల 25,26 తేదీల్లో మెగా ఇంపాక్ట్ ప్రోగ్రాం పేరిట నిరుద్యోగ యువత, విద్యార్థులకు కరీంనగర్ లోని వి కన్వెన్షన్ లో ఉచిత వ్యక్తిత్వ వికాస నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు మెగా ఇంపాక్ట్ సంస్థ కోర్ కమిటీ మెంబర్, కరీంనగర్ ఇంచార్జి వెంకట్ అప్పన్న తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూత్ ఎంపవర్ మెంట్, స్కిల్, కెరీర్ డెవలప్ మెంట్ లక్ష్యంగా స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల నుంచి ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులైన యండమూరి వీరేంద్రనాథ్, గంపా నాగేశ్వర్ రావు తదితరులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. కరీంనగర్ చుట్టుపక్కల ఉన్న విద్యార్థులు, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మధ్యాహ్నం 1 నుంచి 4 గంటల వరకు జరిగే ఈ శిక్షణలో వెయ్యి మందికి మాత్రమే అవకాశముందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ఆసక్తి గల వారు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ నెల 26వ తేదీన రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఇంపాక్ట్ మోటివేటర్, ట్రైనర్ దూస శ్రీనివాస్, బాధ్యులు వీరేశం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ ఆఫీసులో పలువురు ప్రజాప్రతినిధులకు సన్మానం



రామగిరి,ఏప్రిల్ 20 మనం న్యూస్ ః రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ టీబీజీకేఎస్ ఆఫీసులో కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమింపబడిన దాసరి రాయలింగు,ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులు అందుకున్న రత్నాపూర్,కల్వచర్ల సర్పంచ్‌లు పల్లె ప్రతిమ పీవీరావు, గంట పద్మ వెంకటరమణ రెడ్డి లను గురువారం రోజున రామగిరి మండల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి భాస్కర్,సర్పంచ్‌లు అల్లం పద్మ,టీబీజీకేఎస్ ఉపాధ్యాక్షుడు గౌతం శంకరయ్య, కో ఆప్షన్ సభ్యుడు ఎండి ఇబ్రహీం,మహిళా విభాగం మండల అధ్యక్షురాలు ఆశా కుమారి,రైతుబంధు అధ్యక్షులు కుమార్‌యాదవ్,ఉపసర్పంచ్ దామెర శ్రీని వాస్ ,సోషల్ మీడియ ఇంచార్జ్ బర్ల కుమార్,వార్డు సభ్యులు నాగుల రమాదేవి, తన్నీరు ప్రదీప్,గ్రామశాఖ అధ్యక్షులు కాపురబోయిన భాస్కర్,తుమ్మల అశోక్,బత్తిని ప్రశాంత్,నాయకులు కొలిపాక సత్తయ్య, ఆసం తిరుపతి, మేడగోని రాజన్న,బుర్ర శంకర్,గాజుల ప్రసాద్;మారగోని కుమారస్వామి, ఎరుకల సరిన్,గందం మల్లేష్,నాగుల కృష్ణ,టీబీజీకేఎస్ నాయకులు గండి శ్రీనివాస్,పెద్ద సమ్మయ్య,ఎలగందుల రవీందర్,చిప్ప సురేష్,పిడుగు సురేష్,వెంకటేశ్వర్లు,పిండి సదానందం,శ్రీనివాసరెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందునున్న అధికారికి సన్మానం

రామగిరి,ఏప్రిల్ 20 మనం న్యూస్ ః సింగరేణి సంస్థలో జీఎం సివిల్ (కార్పొరేట్) గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్.రమేష్‌బాబు ఈ నెల 30 తారీఖు పదవి విరమణ పొందనున్నారు. వారిని జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరం నందు గురువారం జరిగిన కార్యక్రమంలో ఆర్జీ-3 జిఎం టీ. వెంకటేశ్వరరావు,ఏపీఏ జీఎం కె.వెంకటేశ్వర్లు లతో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పుష్పగుచ్ఛాన్ని అందజేసి,శాలువాతో సత్కరించి, జ్ఞాపక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ పలు పదవుల్లో సుమారు 34 సంవత్సరాలు సింగరేణి సంస్థలో విధులు నిర్వహించి,క్రమశిక్షణతో,స్నేహ పూర్వకంగా అందరి మన్ననలు పొందిన రమేష్ బాబు చేసిన పనులను గుర్తు చేస్తూ కొనియాడారు. అదేవిధంగా అతను చేసిన పనులను పలువురు అధికారులు, ఉద్యోగులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ లు పి.ఎలీషా ,సీతారామం,ఎస్వో టు ఎం డి.బైద్య,ఎజిఎం ఫైనాన్స్ పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధికారులు ఎన్.రాధకృష్ణ,కే.నాగేశ్వర్‌రావు,ఏరియా రక్షణ అధికారి సిహెచ్ వెంకటరమణ,ఐఈడి డీజీఎం కే.చంద్రశేఖర్,డిజియం పర్చేజే పిడి సుధాకర్,ఎస్ఈ సివిల్ పద్మరాజు,డివైపిఎం ఎం.రవీందర్‌రెడ్డి,డిప్యూటీ మేనేజర్ ఐటి ఆర్.రాజేశ్వరిలతో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మహిళలపై అరాచకాలు పెరిగాయి

## బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గీతామూర్తి

తిమ్మాపూర్, ఏప్రిల్ 20 (మనం న్యూస్)ః రాష్ట్రంలో మహిళలపై అరాచకాలు పెరిగిపోయాయని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తి ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రంలో లబ్దిపొందిన వారందరితో పార్టీ ఆధ్వర్యంలో కోటి సెల్ఫీ కార్యక్రమాన్ని గురువారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మక్తపల్లిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రం అమలు చేస్తున్న ఎన్నో సంక్షేమ పథకాలు కింది స్థాయిలో ప్రచారం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుపడుతుందని ఆరోపించారు. ఆ పథకాలను బిజెపి కార్యకర్తలు పూర్తిస్థాయిలో ప్రచారం చేసేందుకు భాధ్యత తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న అంగన్వాడి కేంద్రాలను మహిళా కార్యకర్తలు పరిశీలించి సమస్యలేవైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. మండలంలో ఉన్న కేంద్ర ప్రభుత్వ మహిళా లబ్ధిదారులందరితో సెల్ఫీ లు తీసి నమో ఆప్ లో అప్లోడ్ చేయాలని కోరారు. నరేంద్ర మోదీ చేస్తున్న వివిధ పథకాలన్నింటిని లబ్ధిదారులందరికి వివరించాలని తెలిపారు. జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ మాట్లాడుతూ పార్టీ పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా కోటి సెల్ఫీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల ఉమారాణి, కార్యదర్శులు చంద్రకళ, ప్రేమలత, ఈసీ మెంబర్ మాలతి, సిద్దిపేట నాయకురాలు ఇంద్రాణి,మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, జిల్లా ఈసీ మెంబర్ తమ్మిశెట్టి మల్లయ్య, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్,ఉపాధ్యక్షులు మార్క హరి క్రిష్ణగౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి తాళ్లపెల్లి రాజు గౌడ్,మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు చింతం వరలక్ష్మి,మార్క వాణి,దాసరి విజయ, పాలేటి స్వరూప,



మీస సరోజన, చింతం లక్ష్మి, తోట కనకలక్ష్మి,కాయిదోజుల శారద,తమ్మిశెట్టి లింగవ్వ, చింతం రాజవ్వ, మాడిశెట్టి వెంకటేష్, చింతం లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి కొప్పుల జన్మదిన వేడుకలు



రామగిరి,ఏప్రిల్ 20 మనం న్యూస్ : రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలను రామగిరి మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సెంటనరీకాలనీ లోని టీబీజీకేఎస్ కార్యాలయంలో రామగిరి వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా కమాన్‌పూర్ ఎఎంసీ చైర్మన్ దాసరి రాజలింగు హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎంతో కృషి చేస్తున్నారని,ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. మంథనిన నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి మంత్రి సహకారంతో జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ ఎంతో కృషి చేస్తున్నారని,నిత్యం ప్రజల మేలు కోరుకునే మంత్రి నిండు నూరేళ్లు ప్రజల ఆశీస్సులతో చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో సర్పంచ్ లు అల్లం పద్మ,పల్లె ప్రతిమ,గంట పద్మ,టిబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య, కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఇబ్రహీం,మహిళా విభాగం మండల అధ్యక్షురాలు ఆశాకుమారి,రైతుబంధు అధ్యక్షులు కుమార్ యాదవ్,ఉపసర్పంచ్ దామెర శ్రీనివాస్,సోషల్ మీడియ ఇంచార్జ్ బర్లకుమార్,వార్డు సభ్యులు నాగుల రమాదేవి,తన్నీరు ప్రదీప్,గ్రామశాఖ అధ్యక్షులు కాపురబోయిన భాస్కర్,తుమ్మల అశోక్,బత్తిని ప్రశాంత్,నాయకులు కొలిపాక సత్తయ్య,పీవీ రావు,ఆసం తిరుపతి,మేడగోని రాజన్న,బుర్ర శంకర్,గాజుల ప్రసాద్,మారగోని కుమారస్వామి,ఎరుకల సరిన్,గందం మల్లేష్,నాగుల కృష్ణ,టిబిజికేఎస్ నాయకులు గండి శ్రీనివాస్,పెద్ద సమ్మయ్య, ఎలగందుల రవీందర్,చిప్ప సురేష్,పిడుగు సురేష్,వెంకటేశ్వర్లు,పిండి సదానందం, శ్రీనివాసరెడ్డి,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసును ఛేదించిన పోలీసులు

## ఆత్మహత్యగా నమోదైన కేసు హత్యగా నిర్ధారణ




జమ్మికుంట, ఏప్రిల్ 20 (మనం న్యూస్): గతంలో ఆత్మహత్యగా నమోదు చేసిన కేసును జమ్మికుంట పోలీసులు చాకచక్యంగా చేదించి హత్యగా నిర్ధారించారు. హుజురాబాద్ ఏసిపి కె వెంకట్ రెడ్డి గురువారం జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. జనవరి 13వ తేదీన జమ్మికుంట, ఉప్పల్ రైల్వే స్టేషన్ మధ్యలో రైల్వే ట్రాక్ పై ఒక గుర్తు తెలియని మృత దేహం కనిపించగా రైల్వే పోలీసులు శవాన్ని పంచనామ చేసి మృతుడి తల్లి పోలోజు కవిత కు అప్పగించారు. అయితే మృతుడు పోలోజు రమేష్ మృతి పై తనకు అనుమానాలు ఉన్నాయని మృతుడి తల్లి పోలోజు కవిత రైల్వే పోలీసులకు దరఖాస్తు చేయగా రైల్వే పోలీసులు ఆ కేసును కరీంనగర్ సీపీకి బదిలీ చేశారని ఎసిపి తెలిపారు. సిపి ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణ సీఐ బర్పాటి రమేష్, ఎస్సై యూనిస్ అహ్మద్ అలీ తమ సిబ్బందితో పునర్విచారణ జరిపి హత్య చేసిన నిందితులను చాకచక్యంగా పట్టుకున్నారు. చిట్యాల మండలం వెంకట్రావుపల్లికి చెందిన మృతుడు పోలోజు రమేష్ (25)కు ఇల్లందకుంట మండలం కనపర్తి గ్రామానికి చెందిన కంచం రజిత తో వివాహేతర సంబంధం కొనసాగుతోంది. ఈ విషయం తెలుసుకున్న రజిత భర్త రమేష్ మృతున్ని ఎన్నిసార్లు మందలించిన తన పద్ధతి మార్చుకోకపోగా తరచూ వెంకటేశ్వర పల్లి నుండి కనగర్తి గ్రామానికి రాకపోకలు సాగించాడు. ఎలాగైనా మృతుడు పోలోజు రమేష్ ను చంపాలని నిర్ణయించుకొని తన భార్య రజితతో అతనికి ఫోన్ చేయించి, ఇంటి దగ్గర ఒక్కదాన్నే ఉన్నాను రమ్మని చెప్పి అతనికి మద్యం తాగించి కంచం రజిత, కంచం ఓదెలు, రుద్రవీణ దేవేందర్, కంచం రమేష్ నలుగురు కలిసి పోలోజు రమేష్ ను గొడ్డలితో తలపై కొట్టి చంపారు. అనంతరం మృతదేహాన్ని జమ్మికుంట ఉప్పల్ రైల్వే ట్రాక్ పై పడేసి ఆత్మహత్యగా చిత్రీకరించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసిన జమ్మికుంట పోలీసులు చాకచక్యంగా నిందితులను పట్టుకొని గురువారం అరెస్టు చేసి కోర్టుకు పంపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా చేదించిన సిఐ బి రమేష్, ఎస్సై యూనిస్ అహ్మద్ అలీ, హెడ్ కానిస్టేబుల్ నెల్లి మోహన్, రాజేశ్వరరావు, ప్రవళిక, కానిస్టేబుళ్లు సురేందర్, హోంగార్డు సౌజన్య, టెక్నికల్ టీం విద్యాసాగర్, ఎండి అమీర్ పాషాలను ఏసిపి వెంకట్ రెడ్డి అభినందించారు.

# అసలు దొంగలను వదిలి దర్యాప్తు చేస్తున్నారు

## టిఎస్పీఎస్సీ కేసు సిబిఐకి అప్పగించాలి... : బిఎస్పీ పట్టణ అధ్యక్షులు భాను

సిరిసిల్ల, ఏప్రిల్ 20 (మనం న్యూస్): టిఎస్పీఎస్సీ పేపర్ లీకేజి వ్యవహారంలో అసలు దొంగలను వదిలి దర్యాప్తు చేస్తున్నారని, తక్షణమే ఈ కేసును సిబిఐకి అప్పగించాలని బహుజన సమాజ్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు అన్నల్‌దాస్ భాను డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేపర్ లీకు కావడంలో ప్రధాన నిందితుడు టిఎస్పిఎస్సి చైర్మన్ జనార్దన్ రెడ్డి అని, ఆయనకే తెలిసిన యూజర్ ఐడి , పాస్‌వర్డ్ లు ఎలా బహిర్గతమయ్యాయని ప్రశ్నించారు. టిఎస్పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ పిఎ ప్రవీణ్ కుమార్‌తో పాటు మిగతా వారికి చైర్మన్ పాస్‌వర్డ్ ఎలా ఇస్తారన్నారు. 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని విమర్శించారు. పరీక్ష నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన జనార్ధన్‌రెడ్డిని రాష్ట్రపతి ఆమోదం ద్వారా తొలగించాలని, అలాగే సభ్యులను గవర్నర్ ఆమోదం ద్వారా తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని భాను డిమాండ్ చేశారు. పరీక్ష రాసిన అభ్యర్థులందరికీ లక్ష రూపాయల చొప్పున పరిహారంగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ సిరిసిల్ల టౌన్ ఉపాధ్యక్షులు ఆరకాల రమేష్ , ప్రధాన కార్యదర్శి వేముల వేణుగోపాల్ , సీనియర్ నాయకులు తడక భాను , కొక్కుల రాకేష్, శెట్టిపల్లి నరేందర్, బచ్చు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆకుల విజయ జన్మదిన వేడుకలు

### ప్రభుత్వాసుపత్రిలో అన్నదానం

కరీంనగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 20 (మనం న్యూస్): బిజెపి మహిళ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు ఆకుల విజయ జన్మదిన వేడుకలను మహిళ మోర్చా రాష్ట్ర నాయకురాలు డాక్టర్ పి సుజాత రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కరీంనగర్ లోని ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులు, వారి బంధువులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులతో పాటు వారి బంధువులకు భోజనాలను ఏర్పాటు చేశారు. అనంతరం సుజాత రెడ్డి మాట్లాడుతూ ఆకుల విజయ ఆయురారోగ్యాలతో కలకాలం సంతోషంగా ఉండాలని, భవిష్యత్తు లో రాజకీయంగా ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా సెంట్రల్ జోన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీరామోజు సుమన్, బిజెపి నాయకులు లక్ష్మి, స్వప్న, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల నేతలకు నేతల విరాళాలు



రాజన్న సిరిసిల్ల, ఎప్రిల్ 20, (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కు మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి చీటీ ఉమేష్ రావులు గురువారం ఏసీలను అందించారు. అలాగే జిల్లా రజక సంఘం ఆధ్వర్యంలో ఎల్ఈడి టివి అందించారు.మాజీ ఎమ్మెల్యే కటుకం మృత్యుంజయం ప్రెస్ క్లబ్ కు ఫర్నీచర్ తన వంతుగా అందజేశారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండే పాత్రికేయుల సంక్షేమానికి మన వంతు సహాయం అందించడం రాజకీయ పార్టీల నేతల బాధ్యత అని చీటీ ఉమేష్ రావు అన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్ కుమార్ మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ సిరిసిల్ల పాత్రికేయుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నార న్నారు. ఇందులో భాగంగానే పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు అందజేశారని, ఇండ్ల నిర్మాణాలకు సహకారం ఉంటుందని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారని ఆయన వివరించారు. అలాగే క్లబ్ కు సహాకారం చేసిన నేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉమేష్ రావును ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పరకాల ప్రవీణ్ కుమార్, సహాయ కార్యదర్శి రాపల్లి భాస్కర్, కార్యవర్గ సభ్యులు బాబు, అన్సారి, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

### సిట్ పై నిరుద్యోగులకు నమ్మకం లేదు

### ఎబివిపి నాయకులు రంజిత్, నాగరాజు

కరీంనగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 20 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోన్న అక్రమ అరెస్టుల వల్ల ఉద్యమాలను ఆపలేదని ఎబివిపి రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ రంజిత్, సిరిసిల్ల జిల్లా కన్వీనర్ నాగరాజులు స్పష్టం చేశారు. టిఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంలో సిట్ సంస్థపై నిరుద్యోగులు, విద్యార్థులకు నమ్మకం లేదని పేర్కొన్నారు. ఆందోళనల సందర్భంగా గత 20 రోజుల క్రితం రిమాండ్‌కు గురైన రంజిత్, నాగరాజులు గురువారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో విడుదలయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పట్ల అనేక రకాల ఉద్యమాలు నిర్వహించిన తరుణంలో టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ పై ప్రశ్నించిన విద్యార్థి గళాన్ని నొక్కి పెట్టాలనే కుట్రతో అక్రమ కేసులు పెట్టి రిమాండ్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల పట్ల ప్రశ్నించడమే పాపమైన ఈ తెలంగాణలో సిట్ సంస్థ ద్వారా దర్యాప్తు చేయించడం పట్ల నమ్మకం లేదన్నారు. నిజంగా దోషులను శిక్షించాలని ఉద్దేశం ప్రభుత్వానికి ఉంటే వెంటనే సిట్టింగ్ జడ్జిచే గానీ సిబిఐ చేత గానీ విచారణ జరిపించి టీఎస్పీఎస్సీ చైర్మన్, సెక్రటరీ తొలగించాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ లో మంత్రి కేటీఆర్ హస్తం ఉందని అనేక ఆరోపణలు వెలువెత్తుతున్నాయన్నారు. ముఖ్యంగా ఒక పేపర్ లీకేజీని పక్కతోవ పట్టించాలనే ఉద్దేశంతో విద్యార్థి నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి కేసులు పెడుతూ విద్యార్థి నాయకుల పై పోలీసులు రౌడీషీటర్ ఓపెన్ చేస్తామని పీడి యాక్టులు పెడతామని భయందోళనలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థి పరిషత్ నాయకులు కేసులు పెట్టినా, రిమాండ్ చేసినా భయపడమని, విద్యార్థులు, నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

## కరోనా బూస్టర్ డోస్ కేంద్రం ప్రారంభం



మానకొండూరు, ఏప్రిల్ 20 (మనం న్యూస్): కరోనా వ్యాక్సిన్ బూస్టర్ డోస్ కేంద్రాన్ని మానకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రారంభించారు. కరోనా వ్యాక్సిన్ రెండు డోసులు వేయించుకున్న 18 సంవత్సరాలు దాటిన వారందరికి బూస్టర్ డోస్ అందించేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సాజిద, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వినత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, సిహెచ్ఓ రాజునాయక్, హెల్త్ సూపర్వైజర్లు స్వరూప రాణి, స్టాఫ్ నర్స్ షహనాజ్ బేగం, ఇందిరా, ఫార్మసిస్ట్ రసమ్య, ఎల్‌టి. మునీందర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెబివివి పాఠశాలలో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు



ఇల్లందకుంట, ఏప్రిల్ 20 (మనం న్యూస్): మండలం లోని శ్రీరాముల పల్లి గ్రామంలోని కెజిబివి పాఠశాలలో గురువారం శివ రుద్ర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గుత్తికొండ పవన్ ఆద్వర్యంలో నెహ్రూ యువ కేంద్ర నిర్వహిస్తున్న జలశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాచరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా విజేతలకు ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, యూత్ అధ్యక్షుడు గుత్తికొండ పవన్ ప్రసంశ పత్రాలు, బహుమతులు అందించారు.